83 వేల క్వింటాళ్ల పత్తి కొనుగోళ్లు

బోథ్ మార్కెట్‌లోకి రైతులు తీసుకువచ్చిన పత్తి

బోథ్, డిసెంబర్ 24 : బోథ్ మార్కెట్ కమిటీ పరిధిలో ఆదివారం వరకు సీసీఐ ఆధ్వర్యంలో 4,998 మంది రైతుల నుంచి 83,389.80 క్వింటాళ్ల పత్తి కొనుగోలు చేసినట్లు మార్కెట్ కమిటీ ఇన్‌చార్జి కార్యదర్శి దేవన్న తెలిపారు. బోథ్‌లోని రాఘవేంద్ర జిన్నింగ్ మిల్లులో 15,565.86 క్వింటాళ్లు, సాయిదత్తాలో 13,624.52, స్వప్నలో 11,425.91, పొచ్చెరలోని సాయి బాబాలో 14,095.72, సోనాలలోని గురుసాహెబ్‌చందాలో 15,758.23, నేరడిగొండ దర్శన్ ఇండస్ట్రీస్‌లో 12,919.56 క్వింటాళ్ల పత్తి కొన్నట్లు పేర్కొన్నారు. ప్రైవేటు వ్యాపారులు 33,953 క్వింటాళ్ల వరకు కొన్నట్లు తెలిపారు.

25, 26 తేదీల్లో పులాజీబాబా ఆలయ వార్షికోత్సవం

ప్రచార కరపత్రాలు విడుదల చేస్తున్న గ్రామస్తులు

ఇంద్రవెల్లి, డిసెంబర్ 24 : ఇంద్రవెల్లి మండలం అంజీ గ్రామంలోని పులాజీబాబా ధ్యాన కేంద్రంలో ఈ నెల 25, 26 తేదీల్లో వార్షికోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నట్లు ఆంధ్ర ఆదివాసీ సమాజ్ పెద్దలు ధశరథ్‌గారుళే, ముకాడే విష్ణు తెలిపారు. మండలంలోని అంజీ గ్రామంలో ఆదివారం గ్రామస్తులతో కలిసి ప్రచార కరపత్రాలు విడుదలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పూలాజీబాబా ధ్యాన కేంద్రంలో ఈ నెల 25న ధ్వజారోహనం నిర్వహించి అనంతరం వివిధ గ్రామాల నుంచి వచ్చిన బృందాలతో భజన కార్యక్రమాలు ఉంటాయని పేర్కొన్నారు. 26వ తేదీన జ్యోతి ప్రజ్వలన, గ్రంథ పూజలు, ధ్యన్‌ధారణ ఉంటుందని తెలిపారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి, పులాజీబాబా వార్షికోత్సవ వేడుకలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు వామన్, బాలాజీ, విఠల్, శంకర్, రాంకిషన్, సుధాకర్, శ్రీరాం, శివరాం పాల్గొన్నారు.

మజర్ జన్మదిన వేడుకలు

మజర్‌కు స్వీట్ తినిపిస్తున్న మాజీ ఎమ్మెల్యే జోగు రామన్న

ఎదులాపురం, డిసెంబర్ 24 : బీఆర్ఎస్ సోషల్ మీడియా ఆదిలాబాద్ జిల్లా ఇన్‌చార్జి మజర్ జన్మదిన వేడుకలను పార్టీ జిల్లా కార్యాలయంలో ఆదివారం నిర్వహించారు. ఈ వేడుకలకు జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే జోగు రామన్న హాజరయ్యారు. మజర్‌ను శాలువతో సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు. నాయకులు సాజీ దొడ్డీన్, మెట్టు ప్రహ్లాద్, నిరటి ఉదయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

డ్రాయింగ్ కాంపిటీషన్‌కు స్పందన

ఎదులాపురం, డిసెంబర్ 24 : పక్కా ఆదిలాబాద్, ఆదిలాబాద్ గాట్ టాలెంట్, సాగర్ సూపర్ మార్కెట్ ఆధ్వర్యంలో ఆదిత్య జూనియర్ కళాశాలలో ఆదివారం నిర్వహించిన కిడ్స్ డ్రాయింగ్ కాంపిటీషన్‌కు విశేష స్పందన వచ్చింది. ఈ సందర్భంగా నిర్వహకులు పక్కా ఆదిలాబాద్ డైరెక్టర్ గాజారి శ్రీకాంత్ మాట్లాడుతూ.. 500 మంది విద్యార్థులు పాల్గొన్నారని తెలిపారు. డ్రాయింగ్‌లను న్యాయనిర్ణేతలు ప్రశాంత్ కుమార్, పూర్ణచందర్, రజిత పరిశీలిస్తారన్నారు. త్వరలో విజేతలను ప్రకటించి, బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రవితేజ, గౌరవ్, వెంకటేశ్, జగత్, అరవింద్, నిధి, దివ్య తదితరులు పాల్గొన్నారు.

సద్వినియోగం చేసుకోవాలి

ఆదిలాబాద్ రూరల్, డిసెంబర్ 24 : టీఎస్ ఆర్టీసీ ద్వారా కల్పిస్తున్న సేవలను ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. జైనథ్ మండలం లక్ష్మీపూర్ గ్రామానికి ఆర్టీసీ ద్వారా బస్సు సౌకర్యాన్ని కల్పించగా, ఆయన ప్రారంభించారు. ఆర్టీసీ బస్టాండ్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఈ సర్వీస్‌కు ప్రత్యేక పూజలు చేసి, జెండా ఊపారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ కల్పన తదితరులు పాల్గొన్నారు.

ఆలోచనకు ఆచరణ రూపం..

ఆకట్టుకున్న విద్యార్థుల ప్రాజెక్ట్ ప్రదర్శనలు

- ముగిసిన 'జిల్లా స్థాయి సృజన్ టెక్నికల్ ఫెస్టివల్ '
- పలు విభాగాల్లో ఉత్తమ ప్రదర్శనలకు బహుమతులు

రోబోట్ గురించి వివరిస్తున్న విద్యార్థి

ఆదిలాబాద్ రూరల్, డిసెంబర్ 24 : బావి ఇంజినీర్లు వారు.. తమ ఆలోచనకు ఆచరణ రూపం ఇచ్చారు. సమాజ హితం కోరి రూపొందించిన ప్రాజెక్టులు విద్యావేత్తలను సైతం అబ్బురపరిచాయి. ఆదిలాబాద్‌లోని సంజయ్‌గాంధీ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఈ నెల 21 నుంచి 23వ తేదీ వరకు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలల విద్యార్థులకు జిల్లాస్థాయి సృజన్ టెక్నికల్ ఫెస్టివల్ నిర్వహించారు. ఆయా కళాశాలల్లోని వివిధ విభాగాల నుంచి విద్యార్థులు తయారు చేసిన నమూనాలతో వచ్చారు. కాగా, అందులో ఉత్తమంగా ఉన్న ప్రాజెక్టులకు బహుమతులు అందజేశారు. వీటిలోని కొన్ని నమూనాలు, వాటి తయారీ, ఉపయోగంపై విద్యార్థులు వివరించారు.

రోబోతో రైతులకు లాభం..

నిర్మల్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలకు చెందిన ఎం విగ్నేష్, బీ జగదీశ్, వీ ఫణీంద్ర, పీ రిషిత, జే జగదీశ్, ఆర్ అనన్య.. రోబోట్ ప్రాజెక్టునురూపొందించారు. తక్కువ ధర కలిగిన మైక్రో కంట్రోలర్స్, డీసీ మోటార్స్, పంప్స్, భూమి తడి, ఆర్ద్రత, ఉష్ణోగ్రత కొలిచే వివిధ రకాల సెన్సార్స్ వంటి వాటిని ఉపయోగించి 'డిజైన్ అండ్ డెవలప్‌మెంట్ ఆఫ్ అగ్రి రోబోట్' అనే రోబోట్ ప్రాజెక్టును రూపొందించారు. ఈ పరికరం ద్వారా పొలం దున్నడం, విత్తనాలు వేయడం, నీటిని కావల్సినంత సరఫరా చేయడం ద్వారా వ్యవసాయ కార్మికుల సమయం తగ్గించి, రైతులకు లాభం చేకూరుస్తుంది.

ప్రమాదాలు నివారించేందుకు..

ఆదిలాబాద్ సంజయ్‌గాంధీ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలకు చెందిన డీ సాయికిరణ్, హుజైఫ్ ఖాన్, ఏ వంశీ, ఏ విషి వర్ధన్ తేజ, ఏ మేఘన, ఎం పావని.. 'యాంటీ స్లీప్ అలారం' తయారు చేశారు. తక్కువ ధర కలిగిన ఎలక్ట్రానిక్ సర్క్యూట్స్, కాంపోనెంట్స్, ఐసీ, రిలేసు, సెన్సార్సు, బ్యాటరీస్ ఉపయోగించి 'యాంటీ స్లీప్ అలారం టూ ప్రివెంట్ యాక్సిడెంట్స్' రూపొందించారు. ఈ పరికరం ప్రయాణంలో వాహన చోదకుడికి నిద్ర వచ్చి కండ్లు మూసుకున్నప్పుడు వాహనం ఆటోమేటిక్‌గా వేగం తగ్గి ఆగిపోయేటట్లు చేస్తుంది. ఈ ప్రాజెక్టు జిల్లాస్థాయి సృజన్ టెక్నికల్ ఫెస్టివల్‌లో మొదటి బహుమతి సాధించింది.

సోలార్ కార్ చార్జింగ్

బెల్లంపల్లి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలకు చెందిన బీ వర్షిణి, ఎన్‌సాయి, ప్రణవి, పీ శరత్, బీ అభినయ్, ఏ గణేశ్, ఎస్ సందేశ్ రెడ్డి.. 'సోలార్ కార్ చార్జింగ్' ప్రాజెక్టు రూపొందించారు. ఇండక్షన్ కాయిల్, సెన్సార్ వంటి ఎలక్ట్రికల్ పరికరాలను ఉపయోగించి 'సోలార్ కార్ చార్జింగ్' ప్రాజెక్టును తయారు చేసి, ప్రదర్శించారు. ఎలక్ట్రానిక్ వాహనం నడుస్తున్నప్పుడే బ్యాటరీని చార్జ్ చేసి సమయాన్ని ఆదా చేస్తుంది.

సోలార్ కార్ చార్జింగ్ గురించి వివరిస్తున్న విద్యార్థి

రైతులకు మార్గదర్శకత్వం కోసం వెబ్‌సైట్ ..

ఆదిలాబాద్ సంజయ్‌గాంధీ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలకు చెందిన సీహెచ్ శ్రీతన్, నివాస్‌గౌడ్, విష్ణువర్ధన్, దుర్గా ప్రసాద్, దీక్షిత్, మణికుమార్ 'ఫామ్ కనెక్ట్ హబ్' అనే వెబ్‌సైట్ రూపొందించారు. హెచ్‌టీఎంఎల్, సీఎస్ఎస్, జావా స్క్రిప్ట్, పైతాన్, ఎస్క్యూఎల్ వంటి సాఫ్ట్‌వేర్స్‌ను ఉపయోగించి 'ఫామ్ కనెక్ట్ హబ్' వెబ్‌సైట్‌ను రూపొందించారు. ఈ వెబ్‌సైట్ ద్వారా రైతులకు వ్యవసాయంలోని ఆధునిక టెక్నాలజీని తెలియజేయడం, వ్యవసాయ యంత్రాలు, ఉపకరణాలను అద్దెకు తీసుకోవడం, నేల ఆరోగ్య తనిఖీ, పంట పర్యవేక్షణ, వాతావరణ సూచన, నిపుణుల సలహాలు, మార్గదర్శకత్వం అందుబాటులో ఉంటుంది. ఈ ప్రాజెక్టు కంప్యూటర్ విభాగంలో మొదటి బహుమతి గెలుచుకుంది.

'చేర్ కం లాడర్' అనే ప్రాజెక్టు గురించి వివరిస్తున్న విద్యార్థి

స్థలం ఆదా చేసే కుర్చీ..

ఆదిలాబాద్ సంజయ్‌గాంధీ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలకు చెందిన ఎం మనోజ్, బీ ప్రభాకర్, సీహెచ్ బీరేశ్, జీ విగ్నేష్, ఎస్ శ్రీనాథ్ 'చేర్ కం లాడర్' అనే ప్రాజెక్టు రూపొందించారు. తక్కువ ధర కలిగిన చెక్కతో స్థలం ఆదా చేసే విధంగా 'చేర్ కం లాడర్' కుర్చీ ప్రాజెక్టును తయారు చేశారు. ఇంటోల తక్కువ స్థలంలో ఫర్నిచర్ పట్టే ఉద్దేశంతో రూపొందించిన ఈ ప్రాజెక్టును కుర్చీతోపాటు నిచ్చెనగా కూడా ఉపయోగించవచ్చు. ఈ ప్రాజెక్టు కళాశాలస్థాయి మెకానికల్ ఇంజినీరింగ్ విభాగం పోటీలో మొదటి బహుమతి గెలుచుకుంది.

ఐస్ ఎయిర్ కండిషనర్..

సంజయ్ గాంధీ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలకు చెందిన పీ నాగజ్యోతి, ధమ్మ రక్షిత్, జే శివకుమార్, బీ రాజ్‌కుమార్, బీ భరత్‌కుమార్ 'ఐస్ ఎయిర్ కండిషనర్' ప్రాజెక్టును రూపొందించారు. తక్కువ ధరలో కేవలం రూ.15 ఐస్ ఉపయోగించి ఒక రూమ్‌కు సరిపడా ఎయిర్ కండిషనింగ్ చేయవచ్చని చూపించారు. ఈ ప్రాజెక్టు కళాశాలస్థాయి మెకానికల్ ఇంజినీరింగ్ విభాగంలో ద్వితీ బహుమతి సాధించింది.

సృజనాత్మకత వెలికితీసేందుకు 'సృజన్ ఫెస్ట్'

విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మకతను వెలికితీసి, వారు సమాజానికి ఉపయోగపడే తక్కువ ధర పరికరాలను తయారు చేసేందుకు 'సృజన్ టెక్ ఫెస్ట్' ఎంతగానో ఉపయోగపడుతుంది. విద్యార్థులు వారు ఎంచుకున్న డిప్లమా కోర్సుల్లో ఉపాధ్యాయులు, ఆన్‌లైన్ తాజా సమాచారం సహకారంతో నైపుణ్యం సాధించాలి.

- పీ భరద్వాజ, ప్రిన్సిపాల్, సంజయ్‌గాంధీ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల, ఆదిలాబాద్

యాంటీ స్లీప్ అలారం ప్రాజెక్టు గురించి వివరిస్తున్న విద్యార్థి

రైతుల కోసం రూపొందించిన వెబ్‌సైట్ గురించి వివరిస్తూ..



ఏసీ గురించి వివరిస్తున్న విద్యార్థి

కోవ లక్ష్మిని కలిసిన బీఆర్ఎస్ నాయకులు

ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మిని సన్మానిస్తున్న నార్నూర్ మండల నాయకులు

నార్నూర్, డిసెంబర్ 24 : గాదిగూడ మండల ప్రజాప్రతినిధులు, నాయకులు కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో ఆదివారం ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మిని మర్యాదపూర్వకంగా కలిశారు. శాలువతో సన్మానించి, పుష్పగుచ్ఛం అందజేశారు. నూతనంగా ఏర్పాటైన గాదిగూడ మండల అభివృద్ధికి కృషిచేయాలని కోరారు. అందుకు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారని ప్రజాప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గాదిగూడ ఎంపీపీ ఆడా చంద్రకళరాజేశ్వర్, వైస్ ఎంపీపీ మర్సువనే యోగేశ్, సర్పంచ్ మెస్రం జైవంత్‌రావ్, ఉప సర్పంచ్ దిగంబర్, మాజీ ఎంపీటీసీ తుక్కుబాయి, నాయకులు మనోహర్, నాగోరావ్‌పటేల్, హన్మంతు, బలిరామ్, సతీశ్, నందు, దిలీప్ పాల్గొన్నారు.

ముస్తాబైన చర్చిలు..

ఇంద్రవెల్లి హాలీ ట్రినిటి చర్చి

ఇంద్రవెల్లి, డిసెంబర్ 24 : మండల కేంద్రంలోని హాలీ ట్రినిటి చర్చితోపాటు మిలిండ్‌నగర్‌లోని చర్చిలు క్రిస్మస్ వేడుకలకు ముస్తాబయ్యాయి. రంగు రంగుల విద్యుత్ దీపాలతో అలంకరించారు. సోమవారం ప్రత్యేక ప్రార్థనలతోపాటు క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేశారు. చర్చిల అవరణలో బాల యేసు ప్రత్యేక నివాసలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో క్రైస్తవులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా కేంద్రంలో..

ఆదిలాబాద్ రూరల్, డిసెంబర్ 24 : క్రిస్మస్ సందర్భంగా ఆదిలాబాద్ జిల్లాలోని పలు చర్చిలు అందంగా ముస్తాబయ్యాయి. రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరించారు. పట్టణంలోని హోలీ ఫ్యామిలీ క్యాథలిక్ చర్చి లైటింగ్స్ దగదగా మెరిసిపోతున్నది. చర్చిల్లో సెమీ క్రిస్మస్ వేడుకలను ఇప్పటికే ఘనంగా నిర్వహించారు.

జాతీయస్థాయి పోటీలకు ఎంపిక

ఆదిలాబాద్ రూరల్, డిసెంబర్ 24 : జిల్లా కేంద్రంలోని కొలాం ఆశ్రమ ఉన్నత పాఠశాల విద్యార్థి జుగాది రావ్ జాతీయస్థాయి పోటీలకు ఎంపికవగా ఆదివారం పాఠశాలలో జిల్లా గిరిజన క్రీడల అధికారి పార్థసారథి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మధ్యప్రదేశ్‌లో త్వరలో జరగనున్న జాతీయస్థాయి పోటీలకు క్రీడాకారుడు ఎంపికవడం గొప్ప విషయమన్నారు.

జుగాది రావ్‌ను సన్మానిస్తున్న గిరిజన క్రీడల అధికారి పార్థసారథి

లక్ష్మీనారాయణ స్వామిని దర్శించుకున్న సంజయ్‌రావ్



పూజల్లో పాల్గొన్న సంజయ్‌రావ్ దంపతులు

జైనథ్, డిసెంబర్ 24 : జైనథ్ మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీనారాయణ స్వామి వారిని రాష్ట్ర పంచాయతీ రాజ్ చీఫ్ ఇంజినీర్ ఏజీ సంజయ్‌రావ్ ఆదివారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామివారికి సతీసమేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆలయ విశిష్టత గురించి టూరిజం గైడ్ లింగన్నను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పంచాయతీ రాజ్ చీఫ్ ఇంజినీర్‌ను ఆలయ కార్యనిర్వహణాధికారి వామన్‌రావ్, జైనథ్ సర్పంచ్ డీ దేవన్న స్వామివారి చిత్రపటం అందించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ రాజ్ ఈఈ మహవీర్, జైనథ్ ఏఈ హరీశ్, ఆలయ కమిటీ మాజీ చైర్మన్ పీ వెంకట్ రెడ్డి, ఎండోమెంట్ జైనథ్ జూనియర్ అసిస్టెంట్ ఎనుగు సాయి, ఆలయ అర్చకులు, ఎండోమెంట్ సిబ్బంది పాల్గొన్నారు.

ఆలయ నూతన కమిటీ

ఎదులాపురం, డిసెంబర్ 24 : జిల్లా కేంద్రంలోని టీచర్స్‌కాలనీలో గల శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయ నూతన కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా డీ విక్రమ్, ప్రధాన కార్యదర్శిగా బీ అనిల్ కుమార్, గౌరవ అధ్యక్షులుగా గేడం తుల సీదాస్, ఏ నగేశ్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా బోయర్‌అశోక్, జీ తిలక్, కోశాధికారిగా జీ గంగయ్య, సంయుక్త కార్యదర్శులుగా బీ వామన్, దాలే రవికుమార్, సీ సత్యనారాయణ, చీఫ్ అడ్వైజర్లుగా ఆర్ కృష్ణయాదవ్, పీ సత్యనారాయణ, ఏ సంజయ్ కుమార్, పీ రాజయ్య, సభ్యులుగా రమేశ్, మహేందర్, రాజయ్య తదితరులు ఎన్నికయ్యారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (భారత ప్రభుత్వరంగ సంస్థ)
అస్సెట్ రికవరీ శాఖ
#249/3RT, 1వ అంతస్తు, S.R. నగర్ మెయిన్ రోడ్, హైదరాబాద్ - 500 038.

ఇ-వేలం అమ్మకం ప్రకటన
(సెక్యూరిటీ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002లోని రూల్ 8(6)కు నిబంధన చూడండి)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)కు నిబంధనతో చదువబడే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన. దిగువ తెలిపిన రుణగ్రహీత(లు) మరియు గ్యారంటార్(లు) నుండి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు దిగువ తెలిపిన బకాయిలను రాబట్టుకొనుటకు సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టిన/చార్జ్ చేసిన, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (సెక్యూర్డ్ క్రెడిటార్) అధీకృత అధికారిచే లాంఛనప్రాయ/భౌతిక స్వాధీనం చేసుకోబడిన దిగువ వివరించిన స్థిరాస్తి **''ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలా'' మరియు ''అక్కడ ఏమున్నదో అదే''** ప్రాతిపదికన దిగువ తెలిపిన తేదీన విక్రయించబడుతుందని ప్రత్యేకించి రుణగ్రహీత(లు) మరియు గ్యారంటార్(ల)కు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయడమైనది. రిజర్వు ధర మరియు బయానా కూడా దిగువ తెలియజేయబడినవి.

రుణగ్రహీత/ తనఖాదారు పేరు మరియు చిరునామా: M/s. శ్రీ జగదాంబ ఇండస్ట్రీస్, డోర్ నం. 6-6-11/3/20, గంజ్ రోడ్, ఆదిలాబాద్ - 504001. **కో-అప్లిగెంట్/ తనఖాదారు/ హామీదారు: ఫ్యాక్టరీ: M/s. శ్రీ జగదాంబ ఇండస్ట్రీస్,** సర్వే నెం. 23/AA, NH-7 రోడ్, లక్కంపూర్ గ్రామం, నేరడిగొండ మండలం, ఆదిలాబాద్ జిల్లా. **కో-అప్లిగెంట్/ తనఖాదారు/ హామీదారు: శ్రీ కట్టూరి గంగాధర్, తండ్రి సుదర్శన్,** ఇం.నం. 4-3-71/4/2, ద్వారకానగర్, ఆదిలాబాద్ - 504001. **శ్రీమతి కట్టూరి జయశ్రీ, భర్త. గంగాధర్,** ఇం.నం. 4-3-71/4/2, ద్వారకానగర్, ఆదిలాబాద్ - 504001. **శ్రీ చకుశాభరణం ఆదినాథ్, తండ్రి. నర్సింహ యోగి,** ఇం.నం. 1-2-54/4/5/1, ఆదిలాబాద్ - 504001. **శ్రీమతి కట్టూరి కీర్తి, తండ్రి. గంగాధర్,** ఇం.నం. 4-3-71/4/2, ద్వారకానగర్, ఆదిలాబాద్ - 504001. **M/s. శ్రీ జగదాంబ ప్రెస్సింగ్ అండ్ ఆయిల్ మిల్ ఇండస్ట్రీస్, మేనేజింగ్ పార్టనర్: శ్రీ కట్టూరి గంగాధర్, తండ్రి సుదర్శన్,** ఇం.నం. 4-3-71/4/2, ద్వారకానగర్, ఆదిలాబాద్ - 504001.

విక్రయించబడుతున్న స్థిర సెక్యూర్డ్ ఆస్తి నుండి రాబట్టుకోవలసిన సెక్యూర్డ్ రుణం: 31-10-2023 **నాటికి రూ. 5,03,15,644.72** మరియు తదుపరి వడ్డీ, వ్యయాలు & ఖర్చులతో సహా.

విక్రయించబడుతున్న స్థిర సెక్యూర్డ్ ఆస్తుల వివరణ

ఆస్తి నం.1: శ్రీ కట్టూరి గంగాధర్, తండ్రి. సుదర్శన్ మరియు **శ్రీమతి కట్టూరి జయశ్రీ, భర్త. గంగాధర్‌కు** చెందిన ప్లాంట్ మరియు మెషినరీ మరియు దానిపై నిర్మించిన సూపర్ స్ట్రక్చర్స్‌తో సహా ఆదిలాబాద్ జిల్లా, నేరడిగొండ మండలం,లక్కంపూర్ గ్రామం, NH-7 రోడ్ ప్రక్కన, సర్వే నం. 23/AAలో గల 4 ఎకరాల 39 గుంటల విస్తీర్ణపు భూమి. **సేల్ డీడ్ నం. 264/2005 మరియు రెక్టిఫికేషన్ డీడ్ డాక్యుమెంట్ నం. 322/2005 ఆఫ్ SRO బోథ్ ప్రకారం సరిహద్దులు:** తూర్పు: రోడ్, పడమర: పోశెట్టి మరియు బాబు భూమి, ఉత్తరం: పనాది, దక్షిణం: గణేష్ రావు భూమి.

గూగుల్ కో-ఆర్డినేట్స్:: 19.317577, 78.410352

రిజర్వు ధర: రూ. 2,16,09,000/- బయానా: రూ. 21,61,000/- బిడ్ పెంపుదల: రూ. 2,16,000/-

ఆస్తి నం. 2: శ్రీ చకుశాభరణం ఆదినాథ్, తండ్రి. నర్సిములుకు చెందిన ఆదిలాబాద్ (M&D), బొక్కలగూడ, ప్రగతి విద్యాలయం ప్రక్కన, బ్లాక్ నం.1, వార్డ్ నం. 1, సర్వే నం. 327/2లో డి.నం. 1-2-54/4/5/3 కలిగిన దానిలోని సూపర్ స్ట్రక్చర్స్‌తో సహా మొత్తం 5 గుంటల ఏరియా విస్తీర్ణంలో 30*60=1800 చ.అ.=200 చ.గజాల విస్తీర్ణపు ఏరియా , సర్వేనం. 327/2లో భూమి. **సేల్ డీడ్ నం. 1565/2002, తేది: 22-05-2002 ప్రకారం సరిహద్దులు:** తూర్పు: సర్వే నం. 327/2లో మిగిలిన ఏరియా, పడమర: రోడ్, ఉత్తరం: హనుమాన్ టింపుల్, దక్షిణం: వి. వెంకటమ్మ సర్వే నం. 327/2లో మిగిలిన ఏరియా.

గూగుల్ కో-ఆర్డినేట్స్:19.666453, 78.540135

రిజర్వు ధర: రూ. 56,83,000/- బయానా: రూ. 5,69,000/- బిడ్ పెంపుదల: రూ. 57,000/-

ఆస్తి నం. 3: M/s. శ్రీ జగదాంబ ప్రెస్సింగ్ అండ్ ఆయిల్ మిల్ ఇండస్ట్రీస్, మేనేజింగ్ పార్టనర్: శ్రీ కట్టూరి గంగాధర్‌కు చెందిన ఆదిలాబాద్ జిల్లా, నేరడిగొండ, లక్కంపూర్, సర్వే నం. 22 E వద్ద గల ఎ. 4.07 గుంటల విస్తీర్ణంలో ఖాళీ భూమి. సేల్ డీడ్ నం. 392/2009 మరియు **రెక్టిఫికేషన్ డీడ్ డాక్యుమెంట్ నం.** 39/2007 **ఆఫ్ SRO బోథ్ ప్రకారం సరిహద్దులు:** తూర్పు: NH.No.7 (44) రోడ్, పడమర: గంగారెడ్డి వ్యవసాయ భూమి, ఉత్తరం: Md. రఫి సత్యశీల మరియు రామారావు వ్యవసాయ భూమి, దక్షిణం: తేజాపూర్ గ్రామం రోడ్.

గూగుల్ కో-ఆర్డినేట్స్:19.317979, 78.411502 తదుపరి వివరాలకు సంప్రదించండి. 9440865128

రిజర్వు ధర: రూ. 70,29,000/- బయానా: రూ. 7,03,000/- బిడ్ పెంపుదల: రూ. 70,000/-

ఇ-వేలం తేది మరియు సమయం: 11-01-2024, మ॥12.00 గం. నుండి సా॥ 5.00 గం. మధ్య
(10 నిమిషాల ఆపరిమిత ఆటో ఎక్స్‌టెన్షన్స్‌తో) ఇ-వేలం వెబ్ సైట్: www.mstcecommerce.com

బయానా మొత్తం దాఖలు కొరకు ఆఖరి తేది: వేలం సమయం వరకు

పై ఆస్తుల తనిఖీ తేది మరియు సమయం: 06-01-2024న మ॥ 1.00 గం. మరియు సా॥ 5.00 గం. మధ్య

అమ్మకం సవివరమైన నియమ నిబంధనల కొరకు **https:"www.unionbankofindia.co.in, https: "www.mstcecommerce.com/auctionhome/ibapi/index.jsp"**లో ఏర్పాటు చేయబడిన లింక్ చూడగలరు. రిజిస్ట్రేషన్, లాగిన్ మరియు బిడ్డింగ్ నియమాలు కొరకు దర్శించండి: **https:" www.mstcecommerce.com/auctionhome/ibapi/index.jsp".** ఆసక్తిగల బిడ్డరు **అభీకృత అధికారులు** 249/3RT, 1వ అంతస్తు, మెయిన్ రోడ్, SR నగర్, హైదరాబాద్ - 500 038, తెలంగాణ వారిని సంప్రదించవచ్చును. మొబైల్ నం. 9391315006, 9849365426

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)/ రూల్ 9(1) క్రింద చట్టబద్ధ 15 రోజుల అమ్మకం ప్రకటన పైన తెలిపిన తేదీన ఇ-వేలం అమ్మకం నిర్వహించుట గురించి సదరు రుణం యొక్క రుణగ్రహీత/లు మరియు హామీదారు/లకు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)/రూల్ 9(1) క్రింద నోటీసుగా కూడా దీనిని పరిగణించవలెను.

తేది: 19-12-2023,
ప్రదేశం: హైదరాబాద్
అభీకృత అధికారి,
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ శాఖ.

భోజారెడ్డి.. డీసీసీబీ చైర్మన్ పదవికి రాజీనామా చెయ్..

- బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేయడం సిగ్గుచేటు
- జోగు రామన్న వెంటే సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ప్రతి కార్యకర్త..

మాట్లాడుతున్న మండల యువ నాయకుడు సతీశ్ పవార్

జైనథ్(బేల), డిసెంబర్ 24 : 'అడ్డి భోజారెడ్డి.. నీకు దుమ్మంటే ముందుగా డీసీసీబీ చైర్మన్ పదవికి రాజీనామా చేసి, ఆ తర్వాత బీఆర్ఎస్ పార్టీ ప్రాథమిక సభ్యతానికి రాజీనామా చెయ్' అని ఆ పార్టీ బేల మండల శాఖ యువ నాయకుడు సతీష్ పవార్ డిమాండ్ చేశారు. ఆదివారం ఆదిలాబాద్ జిల్లా బేల మండల నాయకులతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జోగు రామన్న పుణ్యమాని ఎన్నో పదవులు అనుభవించి బీఆర్ఎస్‌కు రాజీనామా చేయడం సిగ్గుచేటని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదిలాబాద్ నియోజకవర్గంలోని ప్రతి సర్పంచ్, ఎంపీటీసీ, కార్యకర్తలు రామన్న వెంటే ఉన్నారని.. నీవు అనుకున్నట్లు నీ వెనుక ఎవరు లేరనే విషయం గుర్తించాలని సూచించారు. మేమందరం బీఆర్ఎస్, జోగు రామన్న సైనికుల్లాగా పని చేస్తామని వాగ్దానం చేస్త